**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

తేది: 06.07.2015

విజయవాడ

**శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాదు.

ప్రచురణార్థం: ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా!**

**విషయం: కెజి బేసిన్ చమురు, సహజ వాయువుల రాయల్టీలో రాష్ట్రానికి వాటా సాధించడం గురించి.**

మన రాష్ట్ర సముద్రతీర సమీపంలోనే బంగాళాఖాతంలో అపారమైన చమురు, సహజవాయు నిక్షేపాలను వెలికి తీస్తున్నా వాటిపై రాయల్టీ ఒక్క రూపాయి కూడా మన రాష్ట్ర ప్రభుత్వానికి రాకపోవడం అన్యాయం. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రాయల్టీని సాధించడానికి రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలి. అలాగే అఖిలపక్ష సమావేశం జరపాలని కోరుతున్నాను.

చమురు, సహజవాయువులు అన్ని రంగాల్లో అభివృద్ధికి అత్యంత కీలకమైనవి. మన తీరంలోనే సముద్రం నుండి వెలికితీసిన సహజవాయువు రాష్ట్రం దాటి దేశంలోని అనేక రాష్ట్రాల్లో పరిశ్రమలకు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు ముడి సరుకుగా ఉపయోగపడుతోంది. చమురు, సహజవాయువుల వెలికితీత, రవాణా సందర్భాల్లో జరిగే ప్రమాదాలతోపాటు, మన రోడ్లు ఇతర మౌలిక వసతులపై ఒత్తిడి కారణంగా మన రాష్ట్రం నష్టపోతున్నది. అంతేగాక రాష్ట్రంలోని గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఎరువుల కర్మాగారాలు సహజవాయువు లేనందున తక్కువ సామర్థ్యంతో నడవడం లేదా మూతపడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కె.జి.బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే సహజవాయువులో మన రాష్ట్రానికి అవసరమైన కేటాయింపులు సాధించుకోవడం అవసరం.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వ హామీ అమలు కాలేదు. రాయలసీమ,ఉత్తరాంధ్రల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని, రాష్ట్ర ఖజానా లోటు భర్తీ చేస్తామన్న కేంద్ర వాగ్దానం అమలు కాలేదు. ఈ నేపథ్యంలో చమురు, సహజవాయువులపై రాయల్టీలో మన రాష్ట్రానికి వాటా సాధించడానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం అవసరం. త్వరలో జరగనున్న శాసనసభ వర్షాకాల సమావేశాల్లో ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడానికి రాష్ట్రంలోని రాజకీయ పార్టీల ప్రతినిధి బృందాన్ని ఢిల్లీ తీసుకు వెళ్ళాలని ఇంకా అవసరమైన ఇతర ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి